


క్రీడలతో శారీరక దృఢత్వం


విద్యార్థులతో క్యారమ్స్ ఆడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి, శారీరక దృఢత్వాన్ని పెంచే దిశగా స్పోర్ట్స్ కిట్స్, వినోదం జనరల్ నాలెడ్జ్ కొరకు టెలివిజన్ అందించామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం సమీపంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించి సుమారుగా రూ.52 వేల విలువ గల స్పోర్ట్స్ కిట్స్ టెలివిజన్ ను బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర్లు, సంక్షేమ గృహ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరందక ఇక్కట్లు

- తీవ్ర వర్షాభావంతో రైతుల్లో ఆందోళన
- కాలువల్లో తగ్గుతున్న నీటి శాతం


ఎర్ర పోతవరం వద్ద పంట కాలువలో తగ్గిపోయిన నీటి సాంద్రత


శివల కాలువ లో అడుగంటిన సాగునీరు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఈ ఏడాది తొలకరి వర్షం పంటలకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో నాట్లు ఆలస్యమయ్యాయి. దీనికి తోడు పంట కాలువలకు సాగునీరు సక్రమంగా అందక పోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం తొలకరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయి. ఇప్పుడు గింజ పాలు పోసుకోవడానికి ఆపై తొడుకోవడానికి నీరు ఎక్కువ అవసరం అవుతుంది. ఈ పరిస్థితుల్లో గత వారం రోజుల నుంచి పంట కాలువల్లో వచ్చే నీరు తగ్గిపోయింది. అడుగంటిన సాగునీరుతో శివారు పంట పొలాలకు నీరు అందక రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. ముఖ్యంగా కె.గంగవరం మండలంలోని ఎర్రపోతవరం, శివల, పేకేరు, నల్ల చెరువు పుంత, దంగేరు, కుడుపూరు గ్రామాలకు కాజులూరు మండలంలోని దుగ్గుదూరు, మేకల గురువు, ప్రాంతాలకు గల వరదేలు వెళ్లే కాలువలో నీటి ప్రవాహం తగ్గిపోయింది. ఈ ఆయకట్టు కింద 15వేల ఎకరాల వరకు ఉంది. దీంతో పలువురు రైతులు మోటర్లు వేసుకుని పంటలేకు నీరు మళ్లిస్తుండగా మరికొందరు పంట కాలువల ద్వారా లభ్యమయ్యే సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. పొట్ట దశలోనూ ఈనిక దశలోనూ వరి పంటకు సాగునీరు బాగా అవసరం అవుతుంది లేకుంటే వరి పంట లో ధాన్యం పొల్లు ఎక్కువగా వస్తుంది. ధాన్యంలో పళ్లు ఎక్కువ రావడంతో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు తెలియజేస్తున్నారు. పంట కాలవల్లో సాగునీటి లభ్యత పెంచి శివారు ప్రాంతాల పంట పొలాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కె.గంగవరం, కాజులూరు మండలాలు రైతులు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. గత వారం రోజులుగా ఈ పరిస్థితి ఉందని దీని వెంటనే సరి చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాజులూరు మండలంలోని పలు ప్రాంతాలకు సాగునీరు సక్రమంగా అందడం లేదని ఇరిగేషన్ ఎఇ ప్రవీణ్‌ని వివరణ కోరగా ప్రస్తుతం పంటలు ఈనిక దశలో ఉండడంతో నీరు ఎక్కువగా తీసుకుంటున్నాయని, శివారు ప్రాంతాలకు సాగునీరు అందడంలో ఉన్న సమస్యలను తొలగించేందుకు ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు

అదనపు నీరు విడుదల చేయకుంటే తీవ్ర నష్టం



ఈ ఏడాది తొలకరి పంటలకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు కాలువ నీటి మీద ఆధారపడ్డారు. ప్రస్తుతం ఈనిక దశలో ఉన్న పంటకు సక్రమంగా నీరు అందకపోతే ధాన్యంలో పొల్లు శాతం పెరిగిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. కాలువల్లో ఏర్పడిన అవరోధాలు పూడిక, గుర్రపు డెక్క వంటి వాటిని తొలగించి నీరును పంట పూర్తయ్యే వరకు ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు సక్రమంగా అందించేందుకు చర్యలు చేపట్టాలి. వేసవిలో కాలువలు ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడం వల్ల ఇప్పుడు సమస్యలు ఏర్పడుతున్నాయి.


-బి.సత్యనారాయణ, రైతు, శివల

సమస్య పరిష్కారానికి చర్యలు

గత వారం రోజులుగా పంట కాలువలకు సాగునీరు లభ్యత తగ్గడంతో సమస్య ఉత్పన్నమైంది. పంట కాలువలకు నీటి లభ్యత తగ్గడంతో ఎనిమిది వందల క్యూసెక్కులకు రావాల్సిన నీరు 600 క్యూసెక్కులకే పరిమితం కావడంతో నీరు సరిపోవడం లేదు. కె.గంగవరం మండలం శివారు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ డిఇ రామకృష్ణతో మాట్లాడాను. సాగునీటి సాంద్రత పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది.

– సుజాత, ఇరిగేషన్ ఎఇ, కె.గంగవరం

మండపేట-ద్వారపూడి రోడ్డు నిర్మాణం చేపట్టాలి


ఇళ్ల వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి

ప్రజాశక్తి అమలాపురం

మండపేట – ద్వారపూడి రోడ్డు నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండపేట – ద్వారపూడి మధ్య ఎనిమిది కి,.మీ రోడ్డు నాలుగున్నర సంవత్సరాల నుంచి నిర్మాణం చేయలేదన్నారు. ఈ రోడ్డు గోతులతో ప్రమాదాలకు నిలయమైందన్నారు. ఈ రోడ్డు ద్వారపూడి, రాజమండ్రి, సామర్లకోట కనెక్టివిటీ రోడ్డుగా ఉందన్నారు .పెద్ద పారిశ్రామిక ప్రాంతంగా ఉందనీ 150 రైసు మిల్లులు, ఎడిబుల్ ఫ్యాక్టరీలు, పేపర్ మిల్లు ఉన్నాయనీ రోజుకు 500 లారీలు తిరుగుతూ ఉంటాయన్నారు. ప్రజలు ఉద్యోగులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు నిత్యం ప్రయాణాలు చేస్తారన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో 200 పైగా ప్రమాదాలు జరిగాయని 8 మంది చనిపోయారని తెలిపారు. ఎందరో గాయాల పాలయ్యారనీ రోడ్డు బాగు చేయించాలని ఎంతోమందికి మొరపెట్టుకున్న పని కాకపోవడంతో రాష్ట్రపతి వరకు రోడ్డు దుస్థితి సమస్య వెళ్ళిందన్నారు. రాష్ట్రపతి ఆదేశంతో రూ.25 కోట్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం పనులు పూర్తి కాలేద రన్నారు. మండపేట – ద్వారపూడి రోడ్డు నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సిలు విజ్ఞప్తి చేస్తున్నామని ఎంఎల్‌సిఐవి అన్నారు. గత నెల సెప్టెంబర్ 27న శాసనమండలిలో రాష్ట్ర రహదారులపై చర్చించేందుకు పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్.లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి, తాను ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని శాసనమండలి చైర్మన్ అనుమతిని తిరస్కరించారన్నారు. ఈ సందర్భంగా కెఎస్.లక్ష్మణరావు మండపేట–ద్వారపూడి రోడ్డు గురించి హౌస్ కి తెలియజేశారని, చైర్మన్ దీనిపై చర్చకు అనుమతించలేదన్నారు.

నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించాలి


సమస్యలు వింటున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-మండపేట

నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయవరం మండలంలోని మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందనలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, ఆర్‌డిఒ పి.సింధు సుబ్రహ్మణ్యంలతో కలిసి అర్జీలు స్వీకరిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా మండల స్థాయిలో వారంలో రెండు చోట్ల జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో ఉన్న సమస్యలపై అర్జీదారులు రాతపూర్వకంగా స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం దష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు కోరాలని సూచించారు. మండల పరిధిలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 21 అర్జీలను స్వీకరించి, పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు– పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, సామాజిక భద్రత పింఛన్లు భూ సర్వే, ఉపాధి అవకా శాలు, భూ వివాదాలు తదితరాల సమస్యలకు సంబంధించి అందాయన్నారు. ఒకసారి సమర్పించిన అర్జీలు రీ ఓపెన్ అయ్యే అవకాశం లేకుండా సమస్యల పై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు పంచాయతీ రాజ్ ఎస్ఇలు కె.చంటిబాబు, తహాశీల్దార్ కెజె.ప్రకాష్ బాబు, ఎంపిడిఒ కె.నరేంద్ర రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కె.ప్రభాకరరావు, డిపిఒ వి.కష్ణకు మారి, పౌరసరఫరాల జిల్లా మేనే జర్ ఎస్.సుధా సాగర్, డిఎస్ఒ ఎ.పాపారావు డిఆర్‌డిఎ పీడీ వి.శివ శంకరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలుపు మందుల వినియోగంలో సూచనలు పాటించాలి


రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-ఆలమూరు

వరి రైతులు తమ పంట పొలాల్లో కలుపు మందులు వినియోగించే సమయంలో నిర్ణీత విధివిధానాలు పాటించినప్పుడే కలుపు నివారణ అనేది సాధ్యమవుతుందని హైదరాబాద్ రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డా.బి.శ్రీదేవి వ్యాఖ్యానించారు. శుక్రవారం మండలంలోని పెనికేరులో ఎద పద్ధతిలో సాగుచేసిన వరి పంట పొలాల్లో వ్యాపిస్తున్న కలుపు రకాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమంలో పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. హెచ్‌వి.నరసింహారావు, డా. ప్రదీప్, మంతెన రమేష్ రాజు, గన్ని విష్ణు, ఎఒ సోమిరెడ్డి లక్ష్మీ లావణ్య, రైతులు పాల్గొన్నారు.


సభ్యత్వం అందిస్తున్న ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షులు

సేవలందించడంలో 'ఎస్‌టియు' ముందంజ

ప్రజాశక్తి – మామిడికుదురు


ఉత్తమ సేవలు అందించడంలో ముందంజలో ఉన్నామని ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల వీరరాఘవరావు అన్నారు. ఎస్‌టియు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలో 7 హైస్కూళ్లను సందర్శించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పిఆర్‌సి, డిఎ బకాయిలు, సెలవులు, నగదీకరణ బకాయిలు, జిపిఎస్, పిజిటి జీతాల సమస్యలపై తదితర సమస్యలపై చర్చించారు. అనంతరం సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కారుపల్లి కల్యాణ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉండవల్లి సత్యనారాయణ, మట్టా నాగరాజు, శిరిగినీడి శ్రీరామ్, బోనం కిషోర్, సయ్యద్ రజి, బత్తుల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ డివిజన్ తనిఖీదారునిగా సురేష్‌కుమార్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం డివిజన్ లోని దేవాదాయ శాఖ తనిఖీదారుగా వి.సురేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తనిఖీదారుగా పనిచేస్తున్న బాలాజీ రాంప్రసాద్ నెలరోజుల పాటు సెలవుపై వెళ్లడంతో వి.సురేష్ కుమార్‌ను తనిఖీదారుగా నియమించారు. ఈ మేరకు ఆయన రామచంద్రపురం దేవాదాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు .

కార్టూ'నిజం'



పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యశిబిరాలు నిర్వహించారు. వివరాలుఇవి..

మండపేట ద్వారపూడి గ్రామంలో సచివాలయం 4లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజి స్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్, ఆరోగ్యశ్రీ హెల్ప్ కౌంటర్, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో కుటుంబ సభ్యులకు అవసరమైన 7 రకాల వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలను ముందు గానే గుర్తించడంతో పాటుగా వైద్య శిబిరాలలో మరో 14 రకాల వైద్య పరీక్షలు 105 రకాల ఔషధాలు ఉచితంగా అందిస్తున్నారని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను పేదలందరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరరావు, మండల పరిషత్ అభివద్ధి అధికారి ఐదం రాజు, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. **అంబాజీపేట** పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య కార్యక్రమం నిర్వహిస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరం–3 లో పోతాయిలంక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కంటి వెలుగులో భాగంగా అవ్వ, తాతలకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, కంటి వైద్యులు, నాయకులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అమలాపురం ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారంకామనగరువు సచివాలయం 2 పరిధిలోని సజన కాన్వెంట్ ఆవరణలో జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ దంగేటి డోలమని రుద్ర, సర్పంచ్ నక్క అరుణ కుమారి చంద్రశేఖర్, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కూళ్ల సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కూళ్ల గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం నిర్వహించారు. మండల అధ్యక్షురాలు పంపన నాగమణి, సర్పంచ్ చిల్లీ నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు పిల్లి దుర్గాప్రసాద్, ఎంపిడిఒఎన్.శ్రీనివాస్, తహాశీల్దార్ వైద్యనాథ శర్మ ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 650 మంది గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, ఉప సర్పంచ్ దొంగ దుర్గ, ఎంపిటిసి సభ్యురాలు దోనిపాటి బాలమ్మ, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, తహాశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరి కుమారి తదితరులు పాల్గొన్నారు.


గొల్లవిల్లి వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం


మాచవరం-3 లో జరిగిన కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్‌ఎ చిట్టిబాబు

'గురుబ్రహ్మ' పురస్కార గ్రహీతలకు అభినందనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పలువురికి గురుబ్రహ్మ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలిపారు.


రాజోలు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తాటిపాక కోనసీమ స్కూల్ కరస్పాండెంట్ నూలు శ్రీనివాసరావుకి రాజమహేంద్ర వరంలో గోదావరి ఎడ్యుకేషనల్ మాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో శాస్త్రవేత్త గోపికృష్ణ, నన్నయ్య యూనివర్సిటీ ఉపకులపతి పద్మరాజు చేతుల మీదగా గురుబ్రహ్మ అవార్డును స్వీకరించారు. ఆయన శుక్రవారం పలువురు అభినందనలు తెలిపారు. **కొత్తపేట** అంతర్జాతీయ టీచర్స్ డే సందర్భంగా గోదావరి ఎడ్యుకేషన్ స్పెషల్ వారి ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్త గోపికృష్ణ , నన్నయ్య యూనివర్సిటీ వైస్ చాన్సులర్ పద్మరాజు చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను కందికట్ల శ్రీనివాస రావు, (తెలుగు పండిట్)అందుకున్నారు. వారికి కాంతి భారతి యాజమాన్యం శుక్రవారం అభినందనలు తెలిపింది. **కొత్తపేట** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎడ్యుకేషన్ స్పెషల్ సంస్థ రాజమహేంద్రవరం వారు ఆనంద్ రీజెన్స్ పందిరి హాల్ నందు ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో విద్యా బాల మందిర్ హైస్కూల్ కరస్పాండెంట్ రామోజు అనురాధ గారిని గురుబ్రహ్మ అవార్డుతో నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.పద్మరాజు గారు, షార్, శ్రీహరికోట గ్రూప్ డైరెక్టర్ పి.గోపికృష్ణ తదితరులు సత్కరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్ అనురాధ గారిని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-మండపేట

అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. అర్తమూరు గ్రామంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, యువనేత తోట పథ్వీరాజ్, నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమదేనన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండ నాగిరెడ్డి, సొసైటీ చైర్మెన్ కొవ్వూరి నాగిరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు కర్రి వీర్రెడి తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన స్థానం ప్రగతి ప్రశంసనీయం


అంబాజీపేట పరిశోధన కేంద్రం లో పరిశీలిస్తున్న బోర్డు మెంబర్

ప్రజాశక్తి – అంబాజీపేట

అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానం ప్రగతి ప్రశంసనీయమని డాక్టర్ వైఎస్‌ఆర్ విశ్వవిద్యాలయ బోర్డు మెంబర్ డి.కేశవరెడ్డి కొనియాడారు. శుక్రవారం ఆయన పరిశోధనా స్థానం పరిశోధనలు ప్రగతి పరిశీలించారు. డాక్టర్ వి.గోవర్ధనరావు కొబ్బరిలో వచ్చే తెగుళ్ల నివారణ గురించి వివరించారు. శాస్త్రవేత్త ఎ.కిరీటి కొబ్బరిలో రకాలు, సంకరీకరణ మరియు అంతర్ పంటలు గురించి వివరించారు.డాక్టర్ వి.అనూష మిత్ర పురుగుల ఉత్పత్తి, జీవ నియంత్రణ పద్ధతి ద్వారా కొబ్బరిని ఆశించే ప్రధాన పురుగుల నివారణ చర్యలు, పరిశోధనా ప్రగతిని వివరించారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసే గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని ఎంపిపి కుండా అన్నపూర్ణ అన్నారు శుక్రవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఆమె అధ్యక్షతన జరిగింది. వెలిచేరు ఎంపిటిసి సభ్యుడ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్‌కు తెలిపారు. బొబ్బర్లంక నుంచి వెలిచేరు వరకు రోడ్డు గోతుల మయంగా మారిందన్నారు. కట్టుంగ సర్పంచ్ బ్రహ్మాజీ మాట్లాడుతూ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోయి రెండు నెలలుగా కావస్తున్నార విద్యుత్ శాఖ అధికారులకు పట్టించుకోవ ట్లేదరన్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు మాట్లాడుతూ త్వరితగతిన గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయి బాబా, ఎంపిడిఒ నాతి బుజ్జి, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాస రాజు, ఎంపిటిసి సభ్యులు సరెళ్ల ధనలక్ష్మి, బందెల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి శ్రేణుల నిరసన


మండపేటలో టిడిపి నాయకుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి శ్రేణష్త్రులు చేస్తున్నరిలేనిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి. **అమలాపురం** చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై అమలాపురం పట్టణంలో షాదీఖాన వద్ద జరిగిన మేము సైతం బాబు కోసం 'రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా 24వ రోజు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు మల్లుల పోలయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,పెచెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, టౌన్ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్,జిల్లా ఉపా అధ్యక్షులు బడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** చంద్రబాబుకు మద్దతుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరహారదీక్ష శిబిరంలో శుక్రవారం టిడిపి నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. రాయవరం మండలంలోని చెల్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు దేవు వెంకటరాజు సగం గుండు గీయించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు పంపారన్నారు. ఈ దీక్షకు పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్, టిడిపి నాయకులు తదితరులు సంఘీభావం తెలిపారు.

టిడిపి నాయకుల గృహనిర్బంధం

మామిడికుదురు చంద్రబాబుకు ఈనెల 19 వరకు రిమాండ్ పొడిగించబడడానికి నిరసిస్తూ రాజమహేంద్రవరం తరలి వెళుతున్న టిడిపి నాయకులు జాలం సుబ్బారావును శుక్రవారం నగరం పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి అనుమతులు లేవన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉందని పోలీసుల అంక్షలతో నిర్బంధించడం సరికాదన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి – మామిడికుదురు

పేదలకు నీడ కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తుందని ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. ఈదరాడలో పేదలకు మంజూరైన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో సర్పంచ్ రేకాడి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు మల్లాడి వడ్డీ కాసులు, ఈదరాడ పిఎసిఎస్ బొలిశెట్టి భగవాన్, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాసరావు, తహాశీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కోరుకొండ మండలం కనుపూరులో వద్దురాలి హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. కనుపూరుకు చెందిన తల్లోజు పార్వతి ఈ నెల 3వ తేదీన ఇంటిలో హత్యకు గురయ్యింది. ఈ కేసులో ఆమె కోడలు, మనవరాలిని పోలీసులు నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. తల్లోజు పార్వతికి తొమ్మిది మంది సంతానం. వీరిలో నాలుగో కొడుకు తల్లోజు వీరబాబు ఇంటిలో పార్వతి ఉంటోంది. వీరబాబు భార్య శ్రీలక్ష్మి కోసం తరచూ పురుషులు వస్తున్నారని, శ్రీలక్ష్మి కూతురైన బాలికకు ఎవరితోనో ప్రేమ వ్యవహారం ఉందని పార్వతి శ్రీలక్ష్మిని నిలదీసింది. దీంతో వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కోడలు, మనవరాలు పథకం ప్రకారం పార్వతి ఇంటిలో పడుకున్నాక ఇనుప రాడ్డుతో ఆమె తలపై కొట్టి హత్య చేశారు. మర్నాడు ఉదయం ఏమీ తెలియనట్టు ఎవరో కొట్టేసి చంపేశారని అందరికీ చెప్పారు. దీనిపై పార్వతి కుమారుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. పరారీల్లో ఉన్న తల్లీ కూతుళ్లను శుక్రవారం అరెస్టు చేశారు.

హత్య కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

ఉండూరు గ్రామానికి చెందిన కొత్తెం సుబ్రహ్మణ్యం హత్య కేసులో అదే గ్రామానికి చెందిన నిందిడుతు చిట్టిమూరి సత్తిబాబును పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సుబ్రహ్మణ్యం ఈ నెల 2న ధర్మతేజా లే అవుట్ సమీపంలో గాయాలతో అనుమానాస్పదంగా మృతి చెంది ఉండగా గుర్తించారు. అతడి తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు సామర్లకోట సిఐ కె.దుర్గాప్రసాద్ కేసు దర్యాప్తు చేపట్టారు. మద్యం మత్తులో సుబ్రహ్మణ్యం, సత్తిబాబు మధ్య తలెత్తిన వివాదం కారణంగా సత్తిబాబు సుబ్రహ్మణ్యంపై దాడి చేసి హత్య చేసినట్టు తేలింది. సత్తిబాబును శుక్రవారం కాకినాడ స్పెషల్ మొబైల్ జెఎఫ్‌సిఎం కోర్టుకు అప్పగించారు. అతడికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.

కాట్రావులపల్లిలో గ్రూపుల ఘర్షణ

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

మండలంలోని కాట్రవులపల్లిలో రెండు గ్రూపుల మధ్య శుక్రవారం రాత్రి ఘర్షణ చోటు చేసుకుంది. కాట్రావులపల్లిలో రెండు రోజుల క్రితం పుట్టిన రోజు వేడుకల్లో రెండు సామాజిక వర్గాల వారు ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగారని డిఎస్‌పి లతాకుమారి తెలిపారు. దీంతో రేగిన ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి తరలించినట్లు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి తమ సిబ్బందితో చేరుకుని పరిస్థితిని అదుపు చేసినట్టు డిఎస్‌పి తెలిపారు. శుక్రవారం రాత్రి గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్టు డిఎస్‌పి తెలిపారు.

వేధింపులతో వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మామిడాడ గ్రామానికి చెందిన వివాహిత ఉరేసుకుని మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మామిడాడకు చెందిన కనిపి రాజేష్, సంధ్యా రాణి(26)కి 2016లో వివాహం అయ్యింది. ఈ నేపథ్యంలో సంధ్యారాణిని కట్నం కోసం వేధించినట్టు పోలీసుల తెలిపారు. దీంతో మనస్తాపానికి గురై సంధ్యారాణి ఉరేసుకోగా భర్త రాజేష్ ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందినట్టు ధృవీకరించారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ గ్రామంలో నలుగురు వ్యక్తులు కోడిపందేలు ఆడుతున్నారని సమాచారంతో శుక్రవారం కొత్తపల్లి ఎస్క్మి స్వామి నాయుడు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరి వద్ద రెండు కత్తులు, రూ.800 నగదు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

కొబ్బరికాయలు దొంగిలించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఒక రైతు పొలంలో ఉన్న కొబ్బరికాయలను పట్టుకు పోవడానికి ప్రయత్నించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం వారి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వసంతవాడ గ్రామానికి చెందిన మారిశెట్టి వెంకటేశ్వర్లు పొలంలో ఉన్న కొబ్బరికాయలను ఆత్రేయపురం గ్రామానికి చెందిన రుద్రరాజు శివ సూర్యనారాయణ రాజు శుక్రవారం పొలంలోనికి వచ్చి సుమారు 500 కొబ్బరికాయలు మూటలు కట్టుకుని వెళ్లిపోవుతున్నాడు. ఈ సమయంలో వెంకటేశ్వర్లు. పట్టుకొనేందుకు ప్రయత్నించగా పారిపోవడం తో. స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-పెరవలి

మండలం ఖండవల్లి గ్రామ సచివాలయం-1 పరిధిలో ఉన్న 21 నెంబర్ అంగన్‌వాడీ సెంటర్ ను శుక్రవారం ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, ఎంపిడిఒ డి.దామోదర్రావు సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందుతుందా లేదా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ అరిగెల వేణుగోపాలరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుని మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం


పాబోలు గున్నయ్య(ఫైల్)

మండలం లోని దమ్మెన్నుకు చెందిన శతాధిక వృద్ధుడు పాబోలు గున్నయ్య(102) శుక్రవారం మృతి చెందాడు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతని భార్య ఐదేళ్ల క్రితం మరణించింది. సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ గున్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతిని వ్యక్తం చేశారు.

లింగ నిర్ధారణ నిషేధం అమలుకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ, పెద్దాపురం


కాకినాడలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సత్యనారాయణ

లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయాల్లో వైద్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాకినాడలో ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చట్టం అమలు తీరుతో పాటు స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితరాలకు సంబంధించిన వివరాలపై సమావేశంలో చర్చించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పిసి, పిఎన్‌డిటి) చట్టం పటిష్ట అమలుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రెండు నెలలకు ఒకసారి మొదటి శుక్రవారం మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం క్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఒ సత్యనారాయణ తెలిపారు. కాకినాడ డివిజన్‌లో గుర్తింపు పొందిన మొత్తం 104 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో 10 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ పరిధిలోని స్కానింగ్ సెంటర్లలో రెండు నెలల్లో 37 డెకాయ్ ఆపరేషన్ల, 133 ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా నాలుగు స్కానింగ్ సెంటర్ల ఏర్పాటు నిమిత్తం జిల్లా కమిటీకి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ సమావేశంలో డిఐఒ డాక్టర్ కె.రత్నకుమార్, జిజిహెచ్ రేడియాలజిస్ట్ డాక్టర్ జి.హరిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సి.హెచ్.వెంకటలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.కృష్ణారావు, ఎన్.గోవిందరావు, గైనకాలజిస్టు డాక్టర్ పి.సుజాత, ఎన్‌జిఒ ప్రతినిధులు కె.సింహాద్రి పాల్గొన్నారు. పెద్దాపురం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ జె.సీతారామారావు మాట్లాడారు. ప్రైవేటు స్కానింగ్ సెంటర్లను తరుచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎడిఎం హెచ్ఒ డాక్టర్ సరిత, డాక్టర్ సుధీర్, డాక్టర్ ఎం.చంద్ర, న్యాయవాది కెవి.చలం తదితరులు పాల్గొన్నారు.

'కోట'లో ట్రాఫిక్ నిబంధనలు పట్టవా

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్


నిబంధనలకు విరుద్ధంగా వస్తున్న ఆటో

సామర్లకోట పట్టణం నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమత మవుతోంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు మూడు చెరువుల నీరు తాగుతుండగా వాహనదారులు మాత్రం వారికి సహకరించకుండా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. దానితో పట్టణంలో ట్రాఫిక్ సమస్య వీడని చిక్కుముడిగా కొనసాగుతోంది. కాకినాడ వైపు రాకపోకలు సాగించే వాహనాలు గాంధీబొమ్మ సెంటర్ మీదుగా రైలు గేటులో నుంచి రాకపోకలు సాగిస్తున్నందున సిగ్నల్ కు ఇబ్బంది ఏర్పడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో సుమారు సంవత్సర కాలంగా రైలుగేటు రోడ్డులో కేవలం ద్విచక్ర వాహనాల రాకపోకలకు మాత్రమే అనుమతినిస్తూ గాంధీబొమ్మ వద్ద, కెనాల్ రోడ్డు రైలుగేటు వద్ద రోడ్డుకు అడ్డుగా ట్రాఫిక్ బోర్డులను ఏర్పాటు చేసినా కార్లు వంటి వాహనాల రాకపోకలు ఆగడం లేదు. దానితో సమస్య యథాతథంగా మారుతోంది. ఆ వాహనాలు రాకకు మార్గం లేకపోయినా అడ్డుగా ఏర్పాటు చేసిన బోర్డులను ప్రక్కన పెట్టేసి రాకపోకలు జరుపుతున్న దశ్యాలు కనిపిస్తున్నాయి. ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులను ఎంతగా హెచ్చరిస్తున్నా ఆ హెచ్చరికలను వాహనదారులు ఖాతరు చేయడం లేదు. రైలుగేటు తెరవగానే ఒక్కసారిగా ద్విచక్ర వాహనాల మధ్యలో పెద్ద వాహనాలు ఇరుక్కు పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాహన దారుల్లో ట్రాఫిక్ పై అవగాహన లేకపోవడంతో పాటు నిర్లక్ష్యం, దగ్గర దారిలో త్వరగా వెళ్లడంతో పాటు ఆయిల్ ఆదా చేసుకోవాలని వాహనదారులు ఆలోచించి నిబంధనలు మీరుతుండటంతో ఈ సమస్య ఎదురవుతోంది. అలాగే ట్రాఫిక్ సిబ్బంది కొరత కారణంగా రైలు గేటు రోడ్డుకు ఇరువైపులా విధులు అన్ని సమయాల్లో నిర్వర్తించలేని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో పోలీస్ అధికారులు నిబంధనలు మీరుతున్న వాహనదారులపై కఠినచర్యలు చేపట్టి ట్రాఫిక్ సిబ్బందిని అవసరాన్ని బట్టి నియమించి పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

యానాం వార్తలు


కో ఆపరేటివ్ ఆఫీసర్‌ను కలిసిన సిబ్బంది

సిఒను కలిసిన కో-ఆపరేటివ్ సిబ్బంది

ప్రజాశక్తి - యానాం

యానాం కోపరేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.రామచంద్రయ్యను ఆ సంస్థ సిబ్బంది శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. పుదుచ్చేరి సహకార శాఖలో డిఆర్‌సిఎస్ (లీగల్) అధికారిగా విధులు నిర్వహిస్తున్న పి.రామచంద్రయ్యను యానాం కోఆపరేటివ్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పుదుచ్చేరి ఆర్‌సిఎస్ యశ్వంతయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన సిఒను సిబ్బంది కలిసి తమ సమస్యలను వివరించారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.

యానాంలో అన్నదానాలు

ప్రజాశక్తి - యానాం

యానాంలో వినాయక నవరాత్రి వేడుకల నేపథ్యంలో పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. పాత మార్కెట్ శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వద్ద, వెంకట్ నగర్ గణపతి పందిరిలో ఈ అన్నదానాలు నిర్వహించారు. తొలుత వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

'దోచుకుంటున్న ఎంఎల్ఎ ద్వారంపూడి'

ప్రజాశక్తి-కాకినాడ


మట్టితో ఫిల్లింగ్ చేస్తున్న ప్రాంతాన్ని చూపిస్తున్న కొండబాబు

సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి బినామీగా రూ.వేల కోట్లు దోచుకుంటున్న అవినీతిపరుడు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆరోపించారు. శుక్రవారం ఎంఎస్ఎన్ చారిటీస్ ప్రాంగణంలో కొండబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భావితరాల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆనాడు విద్యాదాత మల్లాడి సత్యలింగ నాయకర్ విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తే, కాసుల కక్కుర్తి కోసం ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఎంఎస్ఎన్ విద్యా సంస్థను డంపింగ్ యార్డ్‌గా తయారు చేశారన్నారు. మున్సిపల్ సాధారణ నిధులు ఎంఎస్ఎన్ చారిటీస్‌కు కేటాయించడం జరగదని ద్వారంపూడి చెప్పారని, మరి కాకినాడ కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి మడ అడవుల ఫిల్లింగ్ పేరుతో రూ.6 కోట్లు, ఆర్ అండ్ బి చేయాల్సిన ఎన్‌టిఆర్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్డు పనులు రూ.5.5 కోట్లు, సచివాలయాలు ఫర్నిచర్ పేరుతో రూ.7 కోట్లు ఎలా దోచుకున్నాడో ప్రజలకు తెలుసున్నారు. ద్వారంపూడి దోచుకోవడానికి మున్సిపల్ సాధారణ నిధులు పనికొస్తాయి తప్ప ఎంఎస్ఎన్ చార్టీస్ విద్యా సంస్థ అభివద్ధికి మున్సిపల్ సాధారణ నిధులు పనికిరావా అని ప్రశ్నించారు. శిథిలావస్థకు చేరుకున్న చార్టీస్ వేద పాఠశాల, డిగ్రీ కళాశాలను నిర్మించి, ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ బిల్డింగులు మరమ్మతులు టిడిపి హయాంలోనే చేశామని గుర్తు చేశారు. అవినీతి సొమ్ముతో యజమానులను బెదిరించి దోచుకున్న ఐశ్వర్య గ్రాండ్ హోటల్ భూమిని ఇదే డంపింగ్ యార్డ్ మట్టితో ఫిల్లింగ్ చేయాలన్నారు. ప్రజల కష్టార్జితమైన ప్రజా సొమ్ములను దోచుకోవడంలో ద్వారంపూడికి మించిన వారు ఎవరూ రాష్ట్రంలోని లేరన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలతో ద్వారంపూడి చెలగాటాలాడుతున్నాడని భరించలేని దుర్వాసనతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ద్వారంపూడి చేస్తున్న అవినీతిపై బహిరంగ చర్చకు తాను ఎప్పుడూ సిద్ధమేనని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, పలివెల రవి, వనపర్తి బద్రి, గదుల సాయిబాబా, పిర్ల లక్ష్మీప్రసన్న, బంగారు సత్యనారాయణ, తాడిచర్ల వెంకటేశ్వర్లు, గోరుసు దుర్గారావు, చింతలపూడి రవి, అమలకంటి బలరామ్, రెడ్డం సత్తిబాబు పాల్గొన్నారు.

ఉండేశ్వరపురంలో టిడిపి దీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం


దీక్షలో పాల్గొన్న టిడిపిశ్రేణులు

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకుడు వనపర్తి తాతాజీ ఆధ్వర్యంలో ఉండేశ్వరపురంలో సామూహిక రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దీక్షకు జనసేన పార్టీ నాయకులు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భేరి శ్రీనివాస్, గ్రంధి సురేష్, తమ్మిశెట్టి వెంకటేష్, బట్టు దైవకప, పల్లి శశికళ, యలమాటి త్రిమూర్తులు, కాంద్రు శ్రీను, వాకలపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎండాకు తెగులు నివారణకు చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం


ఎండాకు తెగులు సోకిన వరిచేను

తొలకరి వరిచేలపై ప్రస్తుతం ఎండాకు తెగులు ఆశించి రోజురోజుకు అధికమవుతోంది. దీనిపై రైతులు తీసుకోవలసిన చర్యలను మండల వ్యవసాయ అధికారి బలుసు రవి తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం కె.గంగవరంలో పొలంబడి ఏర్పాటుచేసి ఆకుఎండు తెగులు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఇది బాక్టీరియా వలన వస్తుందని దీనివలన అకులు ఎండు పోయినట్లుండి ఎర్రగా తయారవుతాయని ఆయన వివరించారు. దీనిని నివారించేందుకు నత్రజని ఎరువు లు వాడకం నిలిపివేయాలని, వరి చేల్లో ఇప్పటివరకు ఉన్న నిల్వ నీరు వెంటనే తొలగించాలన్నారు. దీనికి ప్లాంటా మైసిమ్, వలిడా మైసిన్, సుడామొనస్ పేరు గల మందులను బ్యాక్టీరియా కి పిచికారీ చేసి నివారణ పొందవచ్చన్నారు. పొటాష్ ఎరువులు మోతాదు ఎకరాలు 40 కేజీ లు వాడినచో తెగులు నిరోధక శక్తి లభిస్తుందన్నారు. దీనివలన నాణ్యమైన ఉత్పత్తి లభిస్తుందనీ ఆయన రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చరల్ అసిస్టెంట్ మంజు ప్రవల్లిక పావని పలువురు రైతులు పాల్గొన్నారు.

'సిఎంఎ'-23లో ర్యాంకర్‌కు అభినందన

ప్రజాశక్తి అమలాపురం


రమ్య శ్రీ ని అభినందిస్తున్న రమణారావు తదితరులు

అమలాపురానికి చెందిన అడ్డగర్ల రమ్యశ్రీ సిఎంఎ-23 పరీక్షల్లో జాతీయస్థాయిలో 18 వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా రమ్యశ్రీ ని అమలాపురం నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో అభినందించారు. రమ్యశ్రీ కి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆర్థిక సాయం అందించారు. అనంతర మాట్లాడుతూ రమ్యశ్రీ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, పి. రాజేష్, నేరేడుమిల్లి శ్రీను,కుంచే అర్జున్, పోలినాటి భీమేష్, దోనిపాటి రాంబాబు, బళ్ళ చిన్నరాజా, దేవరపల్లి జాన్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం పై వైసిపి కార్యకర్తలకు, నాయకులకు పట్టణంలోని కళ్యాణ మండపంలో శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి విస్తతంగా ప్రసారం చేయాలని, నవంబర్ నుండి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేరాయో అడిగి తెలుసుకోవాలన్నారు. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీ టిడిపి ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేసిందని ప్రశ్నించాలని ఆయన తెలిపారు. పార్టీ ఆదేశాల ప్రకారం పది ప్రశ్నలను సిద్ధం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి వాటిని ప్రజలకు వివరించాలని తద్వారా వైసిపిపార్టీ బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. నియోజకవర్గం నుంచి నాయకులు కార్యకర్తలు ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, జెడ్‌పిటిసి సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావు, వనుం సుబ్బారావు, పెట్ట శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ ఇళ్ళ సూర్యనారాయణ, ఎంపీపీ పంపన నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-మండపేట

రాబోయే ఖరీఫ్ పంటకు సంబంధించి ధాన్యం సేకరణకు మిల్లర్లు, అధికారులు సిద్ధంగా ఉండాలని జెసి శ్రీవాస్ నుపూర్ అజయ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల కార్యాలయంలో రైసెమిల్లర్లు, జిల్లా పౌర సరఫరా, రవాణా శాఖ, రెవెన్యూ అధికారులతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిల్లర్లు ముందుగా బ్యాంక్ గ్యారెంటీ చెల్లించాలని, రవాణా వాహనాలు అన్నిటికి జిపిఎ ఏర్పాటుచేయాలని, గన్నీబ్యాలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం జిపిఎ పరికరాలు ఏర్పాటుచేసే వ్యక్తితో ఎంఒయు కుదుర్చుకున్నట్లు తెలిపారు. తేమశాతం కొలిపే యంత్రాల్లో ఆర్‌బికెలకు మిల్లులకు తేడా వస్తున్నందున రైతులు, మిల్లర్ల మధ్య అయోమయం నెలకొంటోందన్నారు. అందువల్ల కొత్త యంత్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి మాట్లాడుతూ 2020-2021 సంవత్సరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మిల్లర్లకు రూ.300 కోట్లు రవాణా ఛారీలతో కలిపి బకాయి ప్రభుత్వం చెల్లించవలసి ఉందన్నారు. ప్రస్తుత అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2021-2022 సంవత్సరానికి రూ.54 కోట్లు వరకు బిల్లులు చెల్లించ వలసి ఉందన్నారు. ఏప్రాంతం రైతులు ఏమిల్లుకు రావాలో మిల్లర్లకు వెసులుబాటు కల్పించాలని మిల్లరు కర్రినారాయణ రెడ్డి కోరారు. రవాణా చేసేందుకు వాహనాలు ఏర్పాటు చేయాలని అధికారులు కోరినందున తమ సొంత వాహనాలు ఏర్పాటు చేసినట్లు లారీ యూనియన్ నాయకులు తెలిపారు. అయితే ఆర్‌బికెల్లో రైతు సొంతంగా రవాణా చేసినట్లు నమోదు చేయడం వల్ల రవాణా ఛారీలు రైతుల అక్కౌంట్లలో జమ చేయడం వల్లతమకు అందడం ఆలస్యమయ్యిందన్నారు. మధ్యలో హాజరైన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకు ండా వారిని దృష్టిలో పెట్టుకుని సిఎం జగన్ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జెసి మాట్లాడుతూ స్థానికంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విధాన పరమైన నిర్ణయాలపై ఉన్నతాధి కారులకు నివేదిక పంపనున్నట్లు తెలి పారు. సమావేశంలో జిల్లా పౌరసర ఫరా శాఖ డిఎం సుధాకర్, డిఎఒ పాపా రావు, వ్యవసాయ శాక జిల్లా అధికారి వి.బోసు బాబు, ఆలమూరు ఎడి కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏడిద గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామ అభివృద్ధికి పాలకవర్గంతో కలిసి కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఎదురుగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10 లక్షల అంచనాతో అభివృద్ధి చేస్తున్న సిసి రోడ్డు, డ్రైను నిర్మాణ పనులను పంచాయతీ మెంబర్లు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూరిగ మాట్లాడుతూ ఏడిద గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ మెంబర్లు చిలుకూరి బుజ్జి, కొండేటి కాశీకృష్ణ, పైడిమళ్ల పెద్దబ్బులు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి శ్రీహరి, మండల ఇంజనీర్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వీర్రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లతో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

రాహుల్ గాంధీని బిజెపి రావణాసురుడుగా చిత్రీకరించినందుకు నల్ల రిబ్బన్లు, నల్ల చొక్కాలు ధరించి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీని రావణాసురుడుగా పోల్చి పోస్టర్ల ల్లో బిజెపి నేతలు వేయటంపై అమలాపురం గడియార స్తంభం సెంటర్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు, నల్ల చొక్కాలు ధరించి నిరసన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన చేపట్టారు. రాహుల్ గాంధీని రావణాసురుడు గా చిత్రీకరించటం బిజెపి చేసిన హేయ మైన చర్యగా వారు అభివర్ణించారు. కార్యక్రమంలో మహమ్మద్ ఆరిఫ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటెద్దు బాబి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొత్తూరి శ్రీనివాస్, పిసిసి సభ్యురాలు అయితాబత్తుల సుభాషిణి, ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి డెలిగేట్స్ మాచవరపు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.